27-02-2004

ఆర్‌బిఐ/2004/82

బిపిడి పిసిబి సర్ 36/13.08.00/2003-04

ప్రాథమిక (పట్టణ) సహకార బ్యాంకుల

ప్రధాన కార్యనిర్వాహకులందరికీ

ఆర్యా!

**రిలీఫ్ బాండ్ల హామీతో అడ్వాన్సుల మంజూరు**

10 శాతం రిలీఫ్ బాండ్లు 1993 హామీగా పెట్టుకొని అడ్వాన్సులు మంజూరు చేయడానికి సంబందించిన షరతులను 2-6-1993న జారీ అయిన మా మాస్టర్ సర్క్యులర్ (యుబిడి నెం. పిసిబి 82/డిసి(13.08.00)/92.93) పేరా 2లో పేర్కొనడం జరిగింది.

2. భారత ప్రభుత్వం కాలానుగుణంగా వివిధ పరిపక్వతలతో మరియు వివిధ వడ్డీరేట్లతో రిలీఫ్ బాండ్లను జారీ చేస్తోందనే విషయము మీకు తెలిసిదే. బాండ్లను ఇప్పుడు డిమాట్ రూపంలో అంటే బాండ్ ఆవర్జా ఖాతా (బిఎల్ఎ/బాఆఖా)గా 30 నిర్దిష్ట శాఖల - ఏజెన్సీ బ్యాంకుల ద్వారా విడుదల చేస్తోంది. బ్యాంకుల వివరాలను అనుబంధంలో ఇచ్చాం. ఈ బాండ్ల హామీగా అడ్వాన్సులను సదరు బ్యాంకులు జారీ చేయవచ్చా అనే విచారణలు మాకు వస్తున్నాయి. వేర్వేరు క్రమాల్లో జారీ అయిన బాండ్లు హామీగా అడ్వాన్సులను పై మాస్టర్ సర్క్యులర్‌లోని షరతుల మేరకు మంజూరు చేయవచ్చు. ఆ షరతులు:

(i) కేవలం బాండ్లకు లభిస్తున్న హామీని ఆధారంగానే కాకుండా అడ్వాన్సు ప్రయోజనం, రుణగ్రస్తుడికి ఉండే పరపతి, అవసరం, అప్పుఖర్చుపెట్టే తీరు మొ॥ వాటిని అర్హతను గుర్తించాలి.

(ii) కాలగతంగా ఆర్‌బిఐ జారీ చేసిన వడ్డీ రేట్ల నిర్దేశాలకు లోబడి వడ్డీరేట్లు వర్తింప చేయాలి.

(iii) అసలు, వడ్డీ తిరిగి చెల్లింపు జరిగే సందర్భాలలో లోపాలకు తగిన రేటున మార్జిన్ ఉంచుకోవాలి.

3. చాలామటుకు బ్యాంకులు బాండ్లను / ధ్రువపత్రాలను రుణ మంజూరుకు బ్యాంకుల

పేరిట బదిలీ చేయించుకోలేడని గమనించడమైంది. రుణం మంజూరయిన తేదీ నుంచి 2, 3 ఏళ్ళ తరవాత లేదా బాండు చెల్లింపుకు పరిపక్వతకు వచ్చిన తర్వాత ఈ విషయం ఏజన్సీ నిర్ధారిత శాఖలకు/ఆర్‌బిఐ ప్రజారుణ కార్యాలయానికి తెలుస్తోంది. కొన్ని బ్యాంకులు తనఖా పెట్టుకొన్న బాండ్లు, బదిలీ కాకపోయినా తప్పిపోయాయి అని తెలియ చేయడమయింది. కొన్ని మోసపూరిత బాండ్లు / ధ్రువపత్రాలు మా దృష్టికి వచ్చాయి. ఇటీవల ఒక వ్యక్తి తానే బాండు దారుడి ఏజంట్‌గా వచ్చి బాండు కలర్ జిరాక్స్ ప్రతిని సమర్పించి బాండు దారుడి సంతకం ధ్రువీకరణ కోరాడు. ఇటువంటివి బుద్ధి పూర్వకంగా కానీ, కాకపోనీ మోసాలకు దారితీస్తాయి. మీవైపున నియంత్రణ యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. దాని ద్వారా ఒకే బాండుమీద వేర్వేరు బ్యాంకులు రుణాలు ఇవ్వడం తప్పుతుంది.

4. రిలీఫ్ బాండ్లు/ధ్రువీకరణల హామీగా రుణాల మంజూరీలో బ్యాంకులు కింద సూచించిన జాగ్రత్తలు తీసుకోవాలి.

   (i) బి.ఎల్.ఎ/ బాఆఖాతో సహా ప్రభుత్వ సెక్యూరిటీల ధారణ రికార్డును ఉంచుకొనే సదుపాయం రుణం ఇచ్చే బ్యాంకులో ఉండదు. రుణం ఇచ్చే బ్యాంకు ప్రభుత్వ సెక్యూరిటీని సహజామీనుగా అంగీకరిస్తే తన పేరిట బదిలీ చేసుకోవాలి. ఈ సందర్భంలో విస్తృత సూచనల ప్రకారం, బ్యాంకింగ్ సంస్థలో ఉన్న రిలిఫ్ బాండ్లను బ్యాంకుతన పేరుమీద బదిలి చేసుకుని పరిమిత ప్రయోజనం కోసం, రుణాల మంజూరుకు హామీగా వాడుకోవచ్చు.

   (ii) రిలిఫ్ బాండ్ల హామీగా మూడో కక్షిదారు రుణాలివ్వకూడదు.

   (iii) భారత ప్రభుత్వ ప్రకటన ప్రకారం సేవింగ్స్ బాండ్లు హామీగా ఉంచుకొని రుణాలు ఇవ్వకూడదు.

యుసిబిలు అప్రమత్తంగా ఉండి, అవసరమైన రక్షణలతో, అక్రమవ్యవహారాలు బ్యాంకులో జరగకుండా చూడాలి.

5. మా ప్రాంతీయ కార్యాలయానికి ఈ మాస్టర్‌సర్క్యులర్ అందినట్లు తెలపండి.

మీ విధేయుడు

(ఎస్ కరుప్పస్వామి)

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌చార్జి

జతపరిచింది : **అనుబంధం - 1**

**భారత ప్రభుత్వ రిలీఫ్ / సేవింగ్స్ బాండ్ పథకాలు**

**ఏజెన్సీ బ్యాంకుల పట్టిక**

| క్ర.సం. | ఏజెన్సీ బ్యాంకు పేరు |
|---|---|
| 1. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 2. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు |
| 3. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్-జైపూర్ |
| 4. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ |
| 5. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాలా |
| 6. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర |
| 7. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్కూర్ |
| 8. | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ |
| 9. | అలహాబాద్ బ్యాంక్ |
| 10. | బ్యాంక్ ఆఫ్ బరోడా |
| 11. | బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 12. | బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర |
| 13. | కనరా బ్యాంకు |
| 14. | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 15. | కార్పొరేషన్ బ్యాంక్ |
| 16. | దేనా బ్యాంక్ |
| 17. | ఇండియన్ బ్యాంక్ |
| 18. | ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ |
| 19. | ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ |
| 20. | పంజాబ్ నేషనల్ బ్యాంక్ |
| 21. | సిండికేట్ బ్యాంక్ |

| | |
|---|---|
| 22. | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 23. | యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| 24. | యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ |
| 25. | విజయా బ్యాంక్ |
| 26. | యుటిఐ బ్యాంక్ లిమిటెడ్ |
| 27. | ఐసిఐసిఐ బ్యాంక్ |
| 28. | ఐడిబిఐ బ్యాంక్ |
| 29. | హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ |
| 30. | ఎస్‌హెచ్‌సిఐఎల్ లిమిటెడ్ |